## ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన



ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్, అక్టోబర్ 12: హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ పేజ్ 1 కాలనీలో గురువారం ఎస్ఎల్‌జీ దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన వచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ విచ్చేసి ఎస్ఎల్‌జీ దవాఖాన కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్, డాక్టర్ వికాస్ కుమార్ శుక్లాతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్ద వయసు వారిలో గుండె సమస్యలు రావడం సాధారణమే కాని, ఇటీవల కాలంలో చిన్న వయసు వారికి సైతం ఈ సమస్యలు కనిపిస్తున్నట్లు చెప్పారు. ఇందులో ప్రధానంగా జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, డెంటల్, కంటి వైద్య పరీక్షలతో పాటు రక్తపోటు, మధుమేహం, ఈసీజీ, 2 డీ ఈకో, ఎత్తు, బరువు వంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 400 మందికి పైగా స్థానికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన..
## అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్



రాయదుర్గంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, చిత్రంలో శేరిలింగంపల్లి డీసీ రజనీకాంత్ రెడ్డి తదితరులు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 12: శేరిలింగంపల్లి పరిధి రాయదుర్గంలోని పోలింగ్ కేంద్రాలను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం సందర్శించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లోని ఏర్పాట్లును ఆమె పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పోలింగ్ కేంద్రాల వద్ద పౌరులకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన కార్యాచరణపై ఆమె స్థానిక శేరిలింగంపల్లి డీసీ రజనీకాంత్ రెడ్డితో చర్చించారు. తీసుకోవాల్సిన చర్యలతో పాటు కట్టుదిట్టమైన భద్రతా అంశాలపై ఆమె చర్చించి పలు సూచనలు చేశారు.




# ఎన్నికల బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలి

### సిబ్బందితో సమావేశంలలో ఆర్‌వో



ఎన్నికల విధులలో పాల్గొనే పలు స్థాయిల అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌వో శ్రీనివాసరెడ్డి

మియాపూర్, అక్టోబర్ 12 : వచ్చే నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విధులలో పాల్గొనే అధికారులు, సిబ్బంది అత్యంత బాధ్యతాయుతంగా సమర్థంగా వ్యవహరించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆర్‌వో శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఎలాంటి పొరపాట్లు, నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ స్థాయిలో ఎంసీసీ, సెక్టోరియల్, ఏఆర్‌వోలలతో ఆర్‌వో శ్రీనివాసరెడ్డి గురువారం సాయంత్రం తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల విధుల నిర్వహణ అత్యంత సున్నితమైన అంశమని, ప్రతిక్షణం జాగరూకతతో ఉండి విధుల నిర్వహణను చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాలు వాటిలలో వసతులు, ఎన్నికల నియమావళి అమలు సహా సంబంధిత అంశాలన్నింటికి సంబంధించి నిర్వర్తించాల్సిన బాధ్యతలను ఇప్పటికే విభజించి అప్పగించినట్లు వాటిపై సంపూర్ణ అవగాహనతో ముందుకు సాగాలని ఆర్‌వో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రధానంగా పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని, సంబంధిత సెక్టోరియల్ అధికారులు మరింత బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఒకే కుటుంబంలోని సభ్యుల ఓట్లు వేరు వేరు పోలింగ్ కేంద్రాలలో నమోదైతే దరఖాస్తు 8 ద్వారా తగు సవరింపులకు ప్రతిపాదించాలని, దీనిపై అవగాహన కల్పించాలని ఆర్‌వో తెలిపారు. ఫ్లయింగ్, స్టాటిక్ బృందాలు వాహన తనిఖీలను పకడ్బందీగా చేపట్టాలని, అనధికారికంగా తరలించే డబ్బు, మద్యంను నియంత్రించాలని ఆర్‌వో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల సమావేశానికి అధికారులు, సిబ్బంది గైర్హాజరు కావొద్దన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో పూర్తి స్థాయి వసతుల కల్పన

మియాపూర్ , అక్టోబర్ 12 : వచ్చే నెల 30 వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను పూర్తి స్థాయి వసతులతో సిద్ధం చేస్తున్నట్లు ఆర్‌వో , జడ్సీ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సంబంధిత సెక్టోరియల్ అధికారులు సైతం వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి అవసరమైన చర్యలను చేపడుతున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో పలు పోలింగ్ కేంద్రాలను ఏఆర్‌వో రజనీకాంత్‌రెడ్డితో కలిసి ఆర్‌వో గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా కేంద్రాలలో గదులు, విద్యుత్, తాగునీరు, ర్యాంప్‌లు, టాయిలెట్ల వసతులను పరిశీలించి నమోదు చేసుకున్నారు. అనంతరం ఆర్‌వో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతి పెద్దదైన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 6,98,079 ఓటర్లు, 622 పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల పరిశీలన పూర్తి చేసినట్లు, వాటిల్లో కావలసిన వసతులపై పూర్తి స్థాయి నివేదికలను తయారు చేసామన్నారు. సెక్టోరియల్ అధికారులకు పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పన బాధ్యతలను అప్పగించామని సకాలంలో వాటిని పూర్తి చేయాలని ఆర్‌వో ఆదేశించారు. వికలాంగులు , వృద్ధులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ బూత్ లలో ర్యాంప్‌లను విధిగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. విరివిగా తనిఖీలతో అన్ని పోలింగ్ కేంద్రాలలో పూర్తి వసతులను కల్పిస్తామని ఆర్‌వో శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబురాలు



బెటాలియన్ ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబురాలు

కొండాపూర్, అక్టోబర్ 12 : తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబురాలు ప్రారంభమయ్యాయి. కొండాపూర్ డివిజన్ పరిధిలోని 8వ పోలీసు బెటాలియన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మ సంబురాలలో ఆడిపాడారు. తెలంగాణ రాష్ట్ర పండుగ, ఆడపడుచులు ప్రత్యేకంగా జరుపుకునే బతుకమ్మ ఉత్సవాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ పండుగను జరుపుకున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు జంగంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి వైపు అడుగులు..అభినందనీయం



శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలతో కమాండెంట్ సన్నీ

కొండాపూర్, అక్టోబర్ 12 : మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తు ముందుకు సాగడం అభినందనీయమని కొండాపూర్ పోలీసు బెటాలియన్ కమాండెంట్ సీ సన్నీ అన్నారు. బెటాలియన్‌లో జన శిక్షణ సంస్థాన్ (జేఎస్ఎస్) ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉమెన్ ఎంపవర్మెంట్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన జేఎస్ఎస్ డైరెక్టర్ రామ్మోహన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయమన్నారు. తమతో పాటు మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకుంటున్నట్లు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలో భాగంగా టైలరింగ్, ఎంబ్రైయిడరీ వర్క్, మగ్గం వర్క్‌లలో 3 నెలల పాటు ప్రత్యేక శిక్షణను పొందినట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఆయన సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్‌లో నివాసం ఉంటున్న మహిళలు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఆల్ ఇండియా శారీ మేళ

కొండాపూర్, అక్టోబర్ 12 : మాదాపూర్‌లోని శిల్పారామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఆల్ ఇండియా శారీ మేళతో పాటు బతుకమ్మ సంబురాలు, దసరా ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నట్లు శిల్పారామం ప్రత్యేక అధికారి జీ కిషన్‌రావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 13వ తేదీ నుంచి 25వ తేదీ వరకు మేళతో పాటు దసరా ఉత్సవాలు కొనసాగనున్నట్లు తెలిపారు. మేళలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసే చేనేత, హస్తకళాకారులు తమ ఉత్పత్తులను సందర్శకులను అందుబాటులో ఉంచనున్నటు తెలిపారు.

## హెచ్‌సీయూ స్నాతకోత్సవం నేడు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 12: గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ గ్లోబల్‌పీస్ ఆడిటోరియంలో శుక్రవారం హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం(హెచ్‌సీయూ) స్నాతకోత్సవం నిర్వహించనున్నారు. ఉదయం 10:45 నిముషాలకు జరిగే ఈ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సౌందర్యరాజన్ తమిళసై హాజరుకానున్నట్లు యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 23వ స్నాతకోత్సవానికి ప్రత్యేక అతిథుగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ఎం.జగదీష్‌కుమార్, హెచ్‌సీయూ వైస్‌చాన్సలర్ జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డిలు హాజరుకానున్నారు.

### PUBLIC NOTICE

All the General Public are hereby put to notice that my client namely Beeravalli @ Chintapalli Deepthi W/o. Chintapalli Venkateshwar Rao is claiming as joint owner having a 20% share in open Plot bearing No.28 part, an extent of 73 Sq.yards and Plot bearing No.29 & 30 an extent of 533.32 Sq.yards, thus the total land admeasuring 606.32 Sq.yards equivalent to 506.88 Sq.Mts in Sy No.224, Situated at Near HIG (BHEL), Madeenaguda Villlage, SeriLingampally Mandal, under GHMC, Seri Lingampally Circle, Rangareddy District registered vide sale Deed bearing Document No.9771 of 2016 dated: 30.07.2016 registered at Joint Sub- Registrar, RangaReddy District. For which my client had filed a Declaration and recovery of possession Suit being O.S No.1256 of 2022 on the file of Hon'ble Senior Civil Judge at Kukatpally against 1.Chintapalli Venu, 2.Chintapalli Venkateshwar Rao, 3.Miryal Bhagavantha Rao, 4.Veeravelli Satish Rao, 5. Tammishetty Laxminarayana, 6. Chennamaneni Krishna Kiran & 7.Chennamaneni Preethi and the said Suit is pending adjudication. Since the said suit is already sub-judice before the competent court for adjudication the above said persons from Sl.No. 1 to 7 with malafide and dishonest intention are trying to alienate to third parties behind the back of my client.

Hence, the General Public are hereby put to notice not to deal with the above said lands and other properties covered under the above said Suit with the above said person or other person/s covered under Suit and others in any manner as the said lands are subjudice before the said Court. In-spite of this Notice, if any person(s) enter into any contract or agreement or deal with the above said persons in any manner, they shall be doing so at their own costs and risks and the same will not be binding on my client.

**SCHEDULE OF PROPERTY**

That, the part and parcel of 20% share in the open plot bearing No.28 part, an extent of 73 Sq.Yards and plot bearing No. 29 & 30, an extent of 533.32 Sq.Yards, thus the total admeassuring extent is 606.32 Sq.Yards situated in Sy.No. 224 at Near HIG(BHEL), Madeenaguda Village, Serilingampally Mandal Under GHMC, Serilingampally Circle, RangaReddy District. North : 30 feet wide Road, South : Plot No.s 42,43 and Neighbours Land, East : Neighbours House & 25 feet wide Road to Allwyn Colony, West : Plot No. 31.

Sd/- **B. ARJUN RAO,** Advocate
Off: 1-9-295/27/6/A,Achutha Reddy Lane, Vidyanagar, Hyderabad-44
Place: Hyderabad, Date: 26-09-2023